క్లుప్తంగా

స్టార్‌కిడ్స్ ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ శిక్షణ

నాగమల్లితోట జంక్షన్: స్థానిక ఎస్ఆర్ఎంటి ఇండోర్ స్టేడియం ఆఫీసర్స్ క్లబ్‌లో స్టార్‌కిడ్స్ బ్యాడ్మింటన్ అకాడమీలో బ్యాడ్మింటన్ శిక్షణ అందిస్తున్నట్లు కోచ్ గణేష్ బుధవారం తెలిపారు. ఆరేళ్ల నుంచి 14 ఏళ్ల బాలురు, బాలికలు శిక్షణకు అర్హులన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ఉడెన్, సింథటిక్ కోర్టులలో శిక్షణ ఉంటుందని, ఆసక్తి గల వారు 97039 85953 నెంబరులో సంప్రదించాలని కోరారు.

లాన్ టెన్నిస్‌లో వేసవి శిక్షణ

ఏపీ లాన్‌టెన్నిస్ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఆర్ఎంసీ కళాశాల ప్రాంగణంలో కాకినాడ టెన్నిస్ అకాడమీ టెన్నిస్ కోర్టులలో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభిస్తున్నట్లు సంఘ కార్యదర్శి పీవీ రామ్‌కుమార్ బుధవారం తెలిపారు. ఆరేళ్ల వయసు పిల్లల నుంచి శిక్షణకు అర్హులన్నారు. మే నెలంతా ప్రత్యేక వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తామన్నారు. ఉదయం 6 నుంచి 7.30 వరకు శిక్షణ ఉంటుందన్నారు. ఆసక్తి గలవారు 94929 45555, 98852 22224 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

టౌన్‌హాల్ సభ్యులకు క్రికెట్ టోర్నీ



విజేతగా నిలిచిన సెక్రటరీ -11 జట్టు

బోట్‌క్లబ్: లిటరరీ అసోసియేషన్ (టౌన్‌హాల్) వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక రంగరాయ మెడికల్ కళాశాల క్రీడా ప్రాంగణంలో టౌన్‌హాల్ సభ్యులకు క్రికెట్ టోర్నీ నిర్వహించారు. ఈ పోటీలను టౌన్‌హాల్ కమిటీ అధ్యక్షుడు నానాజీ, కార్యదర్శి పాబోలు చినపున్నయ్య ప్రారంభించారు. ప్రెసిడెంట్ - 11 వర్సెస్ సెక్రటరీ -11 జట్ల మధ్య జరిగిన పోటీలో సెక్రటరీ - 11 టీమ్ విజయం సాధించింది. విజేత జట్టుకు మే 14న టౌన్‌హాల్‌లో బహుమతులు అందించడం జరుగుతుంది. క్లబ్ ఉపాధ్యక్షుడు రఘునాథ్, సంయుక్త కార్యదర్శి వీవీ సుబ్రహ్మణ్యేశ్వరరావు, కోశాధికారి సూర్యనారాయణ, కార్యవర్గ సభ్యులు బి.శివప్రసాద్, పి.రామచంద్రరాజు, సుసర్ల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో కూలీలను పెంచాలి



ఉపాధిపనులపై సమీక్షిస్తున్న ఏపీఓ వెంకటరమణ

కరప: ఉపాధి పనుల్లో కూలీల సంఖ్య పెంచాలని ఏపీఓ ఈ.వెంకటరమణ ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు, సిబ్బందికి సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆయన ఉపాధి పనులపై సమీక్షించి పలు సూచనలు ఇచ్చారు. మండల పరిధిలోని 23 గ్రామాల్లో ప్రతిరోజూ 3,743 మంది కూలీలతో ఉపాధి పనులు చేయాల్సి ఉండగా 3,400 (90శాతం) మంది చేస్తున్నారని, మిగిలిన 10 శాతం కూడా భర్తీ అయ్యేలా కూలీలను పెంచాలన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి తప్పనిసరిగా 100 రోజులు పని కల్పించాలన్నారు. జేఈ వై.నాగలోవ, టెక్నికల్ అసిస్టెంట్లు టి.రాజేంద్ర, కె.ప్రకాష్, సీఓలు ఎన్.రాజ్యలక్ష్మి, కె.అనిత తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్‌తో మెరుగైన ఉపాధి



శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ శేషారెడ్డి

బాలాజీచెరువు: పాలిటెక్నిక్ అభ్యసించడం ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు ఉంటాయని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ ఎన్.శేషారెడ్డి పేర్కొన్నారు. పిఠాపురం మహరాజ ఫౌండేషన్, ఆదిత్య సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత పాలిసెట్ కోచింగ్‌లో పాల్గొని మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి పాలిసెట్ ముఖ్యమైన ఘట్టమని, పాలిసెట్ మూడేళ్లు అభ్యసించిన తరువాత నేరుగా ఇంజినీరింగ్ రెండో ఏడాదిలో ప్రవేశం పొందవచ్చన్నారు. ఈ శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని మంచి ర్యాంక్ సాధించాలని కోరారు.

మత్స్యకారులను ఆదుకోవాలి

బాలాజీచెరువు: వేట విరామ సమయంలో మత్స్యకారులను ఆదుకోవాలని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ పేర్కొన్నారు. కాకినాడ ప్రైవేట్ హోటల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మత్స్యకారులకు ఇచ్చే రూ.పదివేల భరోసా కొంత మందికే ఇస్తున్నారని, దాన్ని 30 వేలకు పెంచి అందరికీ ఇవ్వాలన్నారు. ఈ నెల 28న పార్టీ క్రమశిక్షణ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో మత్స్యశాఖ జేడీకి వినతిపత్రం అందజేస్తామన్నారు.

నేడు వేంకటేశ్వరస్వామి కల్యాణం

బోట్‌క్లబ్: స్థానిక వెంకట్‌నగర్‌లో ఉన్న వేంకటేశ్వరస్వామి వార్షిక కల్యాణ మహోత్సవం గురువారం సాయంత్రం 6 గంటలకు నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈఓ బీవీఆర్ చౌదరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు పాల్గొన్ని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు.

ప్రజలకు చేరువగా ప్రభుత్వ పాలన

- గడప గడపలో ఎమ్మెల్యే ద్వారంపూడి



ప్రజలకు పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి

కాకినాడ: ప్రభుత్వ పాలనను ప్రజలకు మరింత చేరువ చేసే లక్ష్యంతో గడప గడపకూ మన ప్రభుత్వం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి చెప్పారు. స్థానిక 20వ డివిజన్ మహాలక్ష్మినగర్‌లో బుధవారం గడప గడపకూ మన ప్రభుత్వం నిర్వహించారు. కౌడ చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షురాలు, మాజీ మేయర్ సుంకర శివప్రసన్న, ఎమ్మెల్సీ అభ్యర్థి కర్రి పద్మశ్రీ, పలువురు అధికారులు ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. నాలుగేళ్ల ప్రభుత్వ పాలనలో వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందించిన లబ్ధిని వివరించారు. నేరుగా ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుని తక్షణం పరిష్కరించేందుకే గడప గడపకూ మన ప్రభుత్వం నిర్వహిస్తున్నామన్నారు. అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు పొందనివారికి లబ్ధి చేకూర్చడమే తమ లక్ష్యమని ద్వారంపూడి అన్నారు. స్థానిక నాయకులు నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం.ఏసుబాబు, వెలమల మల్లేశ్వరరావు, కొప్పనాతి సత్యనారాయణ, చిక్కాల సుధాకర్, పి.నరసింహమూర్తి, జగడం శ్రీనివాస్, పలువురు మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కష్టపడేవారికి పార్టీలో స్థానం

కాకినాడ రూరల్: వైఎస్సార్ సీపీ కోసం కష్టపడి పని చేసే వారికి పార్టీ యువజన విభాగం, విద్యార్థి విభాగాల్లో సముచిత స్థానం కల్పిస్తామని మాజీ మంత్రి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు పేర్కొన్నారు. కాకినాడ రమణయ్యపేట వైద్యనగర్ క్యాంపు కార్యాలయంలో కన్నబాబును వైఎస్సార్ సీపీ యువజన విభాగం రీజినల్ కో ఆర్డినేటర్ జక్కంపూడి గణేష్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కొప్పన శివనాథ్ బుధవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని కన్నబాబు సత్కరించారు. అనంతరం నియోజవర్గ స్థాయిలో యువజన విభాగాలు, విద్యార్థి విభాగాలు ఏర్పాటుపై చర్చించారు.



ఎమ్మెల్యే కన్నబాబుతో మాట్లాడుతున్న జక్కంపూడి గణేష్, కొప్పన శివనాథ్ తదితరులు

ఉత్సాహంగా జగనన్నే మా భవిష్యత్

కరప: మండలంలోని పలు గ్రామాల్లో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, సర్పంచ్‌లు తదితరులు బుధవారం జగనన్నే మా భవిష్యత్ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సీఎం జగన్ అధికారంలోకి వచ్చాక అమలుచేస్తున్న పథకాలు, పాలనపై సర్వే నిర్వహించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనే మళ్లీ సీఎం కావాలని, అందుకు జగనన్నే మా నమ్మకం అంటూ గృహిణులు, వృద్ధులు మద్దతు ప్రకటించి, తమ ఇంటి తలుపులపైన, గేట్లపైన జగనన్నే మా నమ్మకం స్టిక్కర్లను అతికించుకున్నారు. కరపలో మండల సచివాలయాల కన్వీనర్ కాదా వెంకటేశ్వరరావు, సర్పంచ్ సాదే ఆశాజ్యోతి, జెడ్పీటీసీ సభ్యుడు యాళ్ల సుబ్బారావు, ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి, వైస్ ఎంపీపీ పాట్నీడి భీమేశ్వరరావు, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు చింతా ఈశ్వరరావు, జి.భావారం సర్పంచ్ రొక్కాల గణేష్ తదితర పార్టీ నాయకులు ముందుగా గ్రామకన్వీనర్లు, గృహ సారథులతో సమావేశమై జగనన్నే మా భవిష్యత్‌పై అవగాహన కల్పించారు. ఎంపీపీ శ్రీలక్ష్మి, మండల యూత్ అధ్యక్షుడు పెంకే సత్తిబాబు దంపతులు అందరికీ భోజనవసతి కల్పించారు.



కరపలో గృహిణికి కరపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు సుబ్బారావు

మెరుగైన సేవలే కేసీబీఎస్ లక్ష్యం

- సంఘ అధ్యక్షుడు కోసూరి
- వైద్య శిబిరం ఏర్పాటు

కాకినాడ: కేసీబీఎస్ అభివృద్ధిలో భాగస్వాములైన ఖాతాదారుల ఆరోగ్యానికి కూడా సంస్థ భరోసాగా నిలబడుతోందని ది కాకినాడ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షుడు కోసూరి శ్రీనివాస సత్యనారాయణమూర్తి తెలిపారు. స్థానిక రామయ్యవీధిలోని సంఘ ప్రధాన కార్యాలయంలో బుధవారం ఆ సంస్థ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా సభ్యుల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ట్రస్ట్ హాస్పటల్ సహకారంతో జనరల్ మెడిసన్, కార్డియాలజీ, నేత్ర వైద్యానికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యులు ఫణిరమణభూషణ్, నిశాంత్, సురేష్, లక్ష్మి వైద్యసేవలు అందించారు. కార్యక్రమాన్ని సంస్థ అధ్యక్షుడు కోసూరి, పాలకవర్గ సభ్యులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. తొలుత సంస్థ మాజీ అధ్యక్షులు దివంగత కోసూరి కృష్ణారావు, కోసూరి యదుసూర్య చిత్రపటాలకు నివాళులర్పించారు. సంస్థ ఉపాధ్యక్షుడు ఆర్‌వీ రాజేంద్రకుమార్, కార్యదర్శి ముమ్మిడి గోవిందు, డైరెక్టర్లు ముత్తా మధు, ముమ్మిడి వెంకటరమణ, ఒబిలిశెట్టి బాలయోగి, కోసూరి లక్ష్మీప్రసాద లావణ్య, మేనేజర్ గంగాధరం తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న కేసీబీఎస్ అధ్యక్షుడు శ్రీనివాస సత్యనారాయణమూర్తి, పాలకవర్గ సభ్యులు

సెంట్రల్ లే అవుట్‌లో స్థలాల పరిశీలన

కరప: స్థానిక సెంట్రల్ లే అవుట్‌లోని మూడో లే అవుట్‌లో కరప, వలసపాకల, వేములవాడ, కూరాడ, పెదకొత్తూరు తదిర గ్రామాల వారికి ఇళ్ల స్థలాలు కేటాయించారు. ఈ లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాలు చేపట్టకపోవడంతో లబ్ధిదారులను చైతన్యపరచి, అందరితో గృహనిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని స్థానిక నాయకులను, అధికారులను ఎమ్మెల్యే కురసాల కన్నబాబు ఆదేశించారు. దీంతో బుధవారం కూరాడ పీఏసీఎస్ చైర్మన్ రావుల ప్రసాద్, వెలుగుబంట్ల నారయ్యలు తహసీల్దార్ పి.శ్రీనివాసరావును కలసి మూడో లేఅవుట్‌లో కూరాడ గ్రామస్తులకు ఎక్కడ స్థలాలు ఇచ్చిందీ క్షేత్రస్థాయిలో తెలుసుకున్నారు. మండల సర్వేయర్ ఈ.రామకృష్ణ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే రాజు, ఆర్ఐ పేపకాయల మాచరావు, వీఆర్వో ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



ప్లాట్లను పరిశీలిస్తున్న అధికారులు, నాయకులు

రేపు విద్యుత్ సరఫరా బంద్

కరప: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో వార్షిక మరమ్మతులు చేస్తున్న కారణంగా కరప, పేపకాయల పాలెం గ్రామాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని ఆ శాఖ ఈఈ జి.ప్రసాద్ తెలిపారు. కరపలో బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. కరప నుంచి పెనుగుదురు వంతెన వరకు 11 కేవీ విద్యుత్ లైన్‌పై ఉండే చెట్లకొమ్మల తొలగింపు, విద్యుత్ స్తంభాల మార్పు తదితర పనుల వల్ల ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఏఈ సానా ఈశ్వరప్రసాద్, సబ్ ఇంజినీర్ టి.సత్యనారాయణ పాల్గొన్నారు.

నగర పరిధిలో..

కాకినాడ సిటీ: నగరంలో వార్షిక మరమ్మతుల నిమిత్తం శుక్రవారం నగరంలోని పలు ప్రాంతాల్లో ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఈఈ జి.ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. బాదం వారి వీధి, జవహర్ వీధి, మెయిన్‌రోడ్డు, నూకాలమ్మ గుడి ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు దంటువారి వీధి, మునసబు గారి వీధి, గోపాలకృష్ణ వీధి, వివేకానంద పార్కు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తారన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఆనంద భారతి విద్యుత్ ఉపకేంద్రంలో కొత్త బ్రేకర్ ఏర్పాటు నిమిత్తం సత్యప్రసన్న నగర్, వెంకటరత్నపురం, సినిమారోడ్డు, కల్పనా సెంటర్, రామకృష్ణారావుపేట, కొత్తపేట మార్కెట్, లచ్చిరాజువారి వీధిల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఈఈ ప్రసాద్ తెలిపారు.

అలరించిన చిన్నారుల సంగీత కచేరీ

- ఘనంగా త్యాగరాజ జయంత్యుత్సవం

కాకినాడ కల్చరల్: స్థానిక సూర్యకళామందిర్‌లో సరస్వతీ గానసభ ఆధ్వర్యంలో త్యాగరాజ సేవా సమితి సౌజన్యంతో బుధవారం సాయంత్రం త్యాగరాజ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా త్యాగరాజస్వామి చిత్రపటానికి కర్ణాటక సంగీత విద్వాంసురాలు పెద్దాడ సూర్యకుమారి పూలమాలలు వేసి వేడుకలు ప్రారంభించారు. పసుపులేటి వెంకటరమణ, చిట్టిబాబుల నాదస్వర సంగీత కచేరీతో వేడుకలు ప్రారంభించారు. పెద్దాడ సూర్యకుమారి, వి.లక్ష్మీకాంతి, చావలి సూర్యకుమారిల శిష్య బృందం ఆలపించిన త్యాగరాజ కీర్తనలు అలరించాయి. అనంతరం స్థానిక విద్వాంసులు త్యాగరాజ స్వామివారి పంచరత్న కృతులను ఆలపించారు. వీరికి వయోలిన్‌తో విష్ణుభొట్ల శ్రీరామచంద్రమూర్తి, మృదంగంతో వారణాసి శ్రీనివాస్, ఘటంతో ఎ.అనిల్‌కుమార్, కంజీరాతో పి.పవన్ కుమార్ సంగీత సహకారం అందజేశారు. గానసభ అధ్యక్షుడు ఆంజనేయమూర్తి, కార్యదర్శి పేపకాయల రామకృష్ణ, మునుగంటి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



త్యాగరాజ కీర్తనలు ఆలపిస్తున్న చిన్నారులు

'రాగిరెడ్డి' సేవలు అభినందనీయం



మజ్జిగను అందజేస్తున్న మంత్రి చెల్లుబోయిన వేణు, ఎంపీ వంగా గీత తదితరులు

కాకినాడ సిటీ: కలెక్టరేట్‌లో జర్నలిస్టుల ఆధ్వర్యంలో రాగిరెడ్డి వెంకట జయరాం కుమార్ (ఫ్రూటీ కుమార్) చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మంత్రి చెల్లుబోయిన వేణు, ఎంపీ వంగా గీత బుధవారం సందర్శించి కక్షిదారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో కూడా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి రోగులు, వారి బంధువుల దాహార్తిని తీర్చడంలో ఈ ట్రస్ట్ ఎంతో కృషి చేస్తోందన్నారు. కౌడా చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, మాజీ డిప్యూటీ మేయర్ పసుపులేటి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమంతో ప్రజలకు చేరువ

- గడప గడపకూ మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కురసాల కన్నబాబు

కాకినాడ రూరల్: సంక్షేమ పథకాలు అమలు చేయడం ద్వారా పేదలకు చేరువయ్యామని ఎమ్మెల్యే కురసాల కన్నబాబు పేర్కొన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వంలో భాగంగా నియోజకవర్గంలోని కాకినాడ అర్బన్ 2వ డివిజన్ సచివాలయం-2ఎ పరిధిలో బుధవారం సాయంత్రం ఇంటింటికీ కన్నబాబు పర్యటించారు. లబ్ధిదారులు పొందుతున్న సంక్షేమ పథకాలతో కూడిన బుక్‌లెట్‌లను అందించారు. వృద్ధులు, వికలాంగులను కలసి పింఛన్లు అందిస్తున్నారా అని, మహిళలను పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కన్నబాబు మాట్లాడుతూ గడచిన నాలుగేళ్లలో రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. సీఎం జగన్ మాట తప్పకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ప్రజలు ప్రభుత్వం పట్ల సానుకూలంగా ఉన్నారని, ప్రతిపక్ష నాయకులు కల్లబొల్లి మాటలతో ఇంటింటికీ వస్తున్నప్పటికీ వారిని ప్రజలు చీదరించుకుంటున్నారన్నారు. స్థానిక నాయకులు పాటి సూరిబాబు, సూర్యప్రకాష్, మాజీ కార్పొరేటర్లు వడ్డి మణికుమార్, ఐ.శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగుడితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కురసాల కన్నబాబు

ఎస్పీని కలసిన ఎమ్మెల్యే కన్నబాబు



కాకినాడ క్రైం: కాకినాడ రూరల్ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు ఎస్పీ సతీష్ కుమార్‌ను బుధవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి అభినందనలు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో విరిసిన విద్యాకుసుమాలు



ఇసుకపట్ల వినూష, ఎంపీసీ



పి.మౌనిక బైపీసీ



పాకా సుగుణ, ఎంపీసీ

బాలాజీచెరువు: ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో అన్నవరం సత్యవతీదేవి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. ఎంపీసీ విభాగంలో ఇసుకపట్ల వినూష 972 మార్కులు, బైపీసీలో పాలపర్తి మౌనిక 970, సీఈసీ విభాగంలో మల్లాడి వరలక్ష్మి 879, హెచ్ఈసీలో లంకే వైష్ణవి 950 మార్కులు సాధించారు.

గురుకుల విద్యార్థినుల ప్రతిభ

కాకినాడ రూరల్: ఇంటర్మీడియట్ ఫలితాలలో మండలం పి.వెంకటాపురం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యార్థినులు ద్వితీయ సంవత్సరంలో 88.5 శాతం, ప్రథమ సంవత్సరంలో 82.83 శాతం ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ టి.సుశీల పేర్కొన్నారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో 33 మందికి 28 మంది ఉత్తీర్ణులై 85 శాతం ఉత్తీర్ణత సాధించారు. పాకా సుగుణ 956 మార్కులతో ప్రథమ, లోడా స్వాతి 948 మార్కులతో ద్వితీయ, గోపి విజయలక్ష్మి, ఎమ్మిలి సురేఖారాణి 909 మార్కులతో తృతీయ స్థానాలు పొందారు. బైపీసీలో 37 మందికి 34 మంది ఉత్తీర్ణులై 91.8 శాతం ఉత్తీర్ణత సాధించారు. నవరం శ్యామల 944 మార్కులతో ప్రథమ, పండు భాను 931 ద్వితీయ, దడాల దివ్య 926 తృతీయ స్థానాలు పొందారు. ప్రథమ సంవత్సరంలో 82.83 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీలో 37 మందికి మంది 29 మంది ఉత్తీర్ణులై 78.37శాతం ఉత్తీర్ణులయ్యారు. కుంచె సౌమ్య 443 మార్కులతో ప్రథమ, కాకర భాను 436తో ద్వితీయ, చిట్టుమేను సత్యవేణి 427తో తృతీయ స్థానాలు పొందారు. అలాగే బైపీసీలో 39 మందికి 34 మంది ఉత్తీర్ణులై 87.17 శాతం ఉత్తీర్ణత సాధించారు. మాతా సమీర 410తో ప్రథమ, తిరగాటి సింధూర 404తో ద్వితీయ, బత్తుల విన్సీ 403తో తృతీయ స్థానాలు పొందారు. విద్యార్థినులకు జిల్లా సమన్వయాధికారి ఎ.మురళీకృష్ణ, ప్రిన్సిపాల్, సిబ్బంది అభినందనలు తెలియజేశారు.